## అర్హులైన ప్రతి రైతుకూ రుణమాఫీ చేయాలి

- లేదంటే రైతులతో కలిసి ఆందోళన చేస్తాం
- విలేకరులతో బీఆర్ఎస్ నేత సురేందర్

వంగూరు, ఆగస్టు 19 : ప్రభుత్వం అర్హులైన ప్రతి రైతుకూ రుణమాఫీ చేయాలని కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సురేందర్ కోరారు. లేదంటే మాఫీ కాని రైతులతో కలిసి తీవ్రమైన ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సోమవారం ఆయన వంగూరులో విలేకరులతో మాట్లాడుతూ కేవలం కొంత మందికే రుణమాఫీ చేసి అందరికీ మాఫీ చేశామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. మాఫీ చేసిన వాటిలో 40 నుంచి 50 శాతం రైతులకు మాత్రమే మాఫీ అందిందని పేర్కొన్నారు. రైతులందరికీ మాఫీ చేయాలని అడిగిన బీఆర్ఎస్ నేతలపై విరుచుకుపడడం కాంగ్రెస్ నేతలకు సరికాదన్నారు. రుణమాఫీ కాని రైతులు నిరసన చేస్తే వారిపై కేసులు నమోదు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ సంస్కృతికి నిదర్శనమన్నారు. అర్హులైన ప్రతి రైతుకూ రుణమాఫీ చేయాలని, లేనిఏడల రైతులకు మాఫీ చేసేంత వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామన్నారు.

**ఏడీఏ కార్యాలయం ఎదుట నిరసన**

కల్వకుర్తి, ఆగస్టు 19 : కేవలం 40 శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి మిగతా రైతులకు రుణమాఫీ చేయకుండా సాంకేతిక కారణాలంటూ కల్లబొల్లి కబుర్లు చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ మంగళవారం కల్వకుర్తి ఏడీఏ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో హాజరుకావాలని రైతు జేఏసీ నాయకుడు రాంచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని కల్వకుర్తి, వెల్దండ, చారకొండ, ఊర్కొండతోపాటు వంగూర్ మండలాలకు చెందిన రుణమాఫీ కాని రైతులు ఉదయం 11గంటలకు కల్వకుర్తి ఏడీఏ కార్యాలయం వద్దకు చేరుకోవాలని సూచించారు. అనంతరం వ్యవసాయాధికారులకు తమ గోస వెల్లబుచ్చుకుందామని చెప్పారు. సంబంధిత పత్రాలతో రుణమాఫీ కోసం దరఖాస్తు చేసుకుందామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల జీవితాలతో ఆడుకుంటుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణమాఫీపై చిత్తశుద్ధి ఉంటే.. రేషన్‌కార్డు, ఐటీ అంటు కొర్రీలు ఎందుకుపెడుతున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం రైతులకు నేరుగా రూ.2లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా ప్రపంచ ఫొటోగ్రాఫీ దినోత్సవం

అచ్చంపేటటౌన్ : నివాళులర్పిస్తున్న ఫొటో, వీడియో యూనియన్ సభ్యులు

అచ్చంపేటటౌన్/కల్వకుర్తి రూరల్/పెద్దకొత్తపల్లి, ఆగస్టు 19 : అచ్చంపేట, పెద్దకొత్తపల్లి పట్టణాల్లో సోమవారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్చంపేట, పెద్దకొత్తపల్లి తాలూకా ఫొటో, వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ సివిల్ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా కల్వకుర్తి పట్టణంలో కల్వకుర్తి తాలూకా ఫొటో వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. అంతకుముందు బస్టాండ్ నుంచి ఆయా చౌరస్తాలమీదుగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తాలూకా ఫొటో యూనియన్ అ ధ్యక్షుడు నారాయణ గౌడ్, కోశాధికారి మ ధు, ప్రచార కార్యదర్శి బాలరాజు, కుటుంబ భరోసా ఇన్‌చార్జి ధోని, గిరి, కృష్ణ, బాలు, మోహన్, శేఖర్, శివ, ప్రసాద్, నిరంజన్, కల్వకుర్తి సంఘం అధ్యక్షుడు రంగినేనిరవి, సభ్యులు పురుషోత్తం, అనిల్‌గౌడ్, గోవర్ధన్, శ్రీను, రమేశ్, తన్వీర్, రాజు, గౌస్ ఆమెర్, బబ్లూ, శ్రీకాంత్, నాయకులు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న ఇంటర్ అడ్మిషన్ల గుడువు

అచ్చంపేటటౌన్, ఆగస్టు 19 : ఇంటర్మీడియట్ అడ్మిషన్ల గడువు మంగళవారంతో ముగియనున్నదని ప్రభుత్వ కోఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ సుహాసిని తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ప్రిన్సిపాల్ ఆదేశాల మేరకు కళాశాల ఉపాధ్యాయులు అచ్చంపేట పరిసర గ్రామాలకు వెళ్లి పదో తరగతి పాసైన విద్యార్థులు, తల్లిదండ్రులకు అడ్మిషన్‌ల గడువు గురించి అవగాహన కల్పించారు. ప్రభుత్వ కళాశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని విద్యార్థులు ప్రైవేటు కళాశాలకు మొగ్గు చూపకుండా ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్ పొందాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు సుదర్శన్, రాజేంద్రప్రసాద్, మహేశ్వర్‌రెడ్డి, లింగరాజు పాల్గొన్నారు.

**Public Notice**

It is here by informed to General public, My Client **Aelkachenu Saritha** W/o. **Aelkachenu Venkatesh,** aged: 33 years, Occu; House wife, R/o. H.No. 3-139, Balram Nagar, Kalwakurthy Town & Mandal, Nagarkurnool Dist, Telangana State is the owner & Possessor of House No. 3-143/21/A an admeasuring 133.33 Sq.yards on plot No. 101, in Sy.No. 768, Situated at Kalwakurthy Town/Municipality Limits of Kalwakurthy Mandal, Nagarkurnool Dist, Telangana State and on 08-08-2024 She was lost/mis-placed above House Original Sale Deed vide Document No. 7936/2018 and its Link Documents No. 6093/2018 & 6107/2015 at Kalwakurthy Town while attending her bank Loan work as such if anybody have seen or found the above mentioned documents the same may informed or handover to the below address, the informer will get appropriate reward.

**J. Shankaraiah**
Advocate/Notary
Kalwakurthy Town & Mandal,
Nagarkurnool Dist, Telangana State
Cell Nos. **9394825107, 9110311077**

## చారకొండ ఎస్సైగా వెంకట్‌రెడ్డి

చారకొండ, ఆగస్టు 19 : ఎస్సైగా వెంకట్‌రెడ్డి సోమవా రం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తు తం ఎస్సై రా జశేఖర్ సెలవులపై వెళ్లడం తో జిల్లా హెడ్ క్వార్టర్స్ వీఆర్ నుంచి చారకొండకు వచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాం తి భద్రతలకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. గ్రామాల్లో ఎవ్వరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని చెప్పారు.

## ప్రజావాణికి 19 ఫిర్యాదులు

నాగర్‌కర్నూల్, ఆగస్టు 19 : కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 19 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. బాధితులతో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ మాట్లాడి ఫిర్యాదులు స్వీకరించారు. వచ్చిన ఫిర్యాదులపై ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి వెంటనే పరిష్కరించాలని సూచించారు.

**SHRIRAM Finance — వాహనములు అమ్మబడును**

| SNo. | VEHICLE NO. | DISCRIPTION | MODEL |
|---|---|---|---|
| 1 | TS07GJ-9062 | BOLERO ZIX POWER PLUS DIESEL 7 SEATER | 2018 |
| 2 | AP02TB-4839 | MAHINDRA BOLERO MAXI TRUCK PLUS | 2013 |

పై వాహనం తేది : 20-08-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
H.No. 9-47,9-48,9-49, 1st Floor, Vasavi Padmavathi Complex, పుల్లారెడ్డి హాస్పిటల్ ప్రక్కన, నాగర్‌కర్నూల్. సెల్ 9542518656

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**WANTED**
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

తిమ్మాజిపేటలో రాఖీ కడుతున్న సోదరీమణులు

కోడేరులో సోదరులకు రాఖీలు కడుతున్న సోదరి

వెల్దండ : కొట్రలో రాఖీలు కడుతున్న బాలిక

అచ్చంపేటటౌన్ : చిన్నారులకు రాఖీలు కట్టిన సభ్యులు

# సు'మధుర' సంబంధమే రాఖీ

- సోదరులకు రక్షాబంధన్ కట్టి అనురాగం పంచిన సోదరీమణులు
- ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులకు రాఖీలు కట్టిన మహిళా నాయకురాళ్లు
- మాజీ ఎమ్మెల్యే మర్రికి రాఖీ కట్టిన సోదరి

నాగర్‌కర్నూల్/తిమ్మాజిపేట/ఉప్పునుంతల/కోడేరు/వెల్దండ/అచ్చంపేటటౌన్/బల్మూరు/చారకొండ/అమ్రాబాద్/కల్వకుర్తి/వంగూరు, ఆగస్టు 19 : రాఖీ పౌర్ణమి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డికి ఆయన సోదరి ఇందిర సోమవా రం రాఖీ కట్టారు. హైదరాబాద్‌లోని ఆయన ఇంటికి వెళ్లి రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకున్నా రు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు మర్రి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తిమ్మాజిపేట, ఉప్పునుంతల మండలాల్లో అన్నాచెల్లెళ్ల అనురాగానికి ప్రతీకైన రాఖీ పండుగను ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా తోబుట్టువులకు రాఖీలు కట్టేందుకు సోదరీమణులు రావడంతో ప్రతి ఇంట్లో సందండి నెలకొన్నది. రాఖీలు, మిఠాయిల దు కాణాలు, ఆర్టీసీ బస్సులు మహిళలతో కిక్కిరిసిపోయా యి. షాపుల్లో రాఖీలకు విపరితమైన డిమాండ్ ఏర్పడింది. అదేవిధంగా కోడేరు మండలంలో రాఖీ పౌర్ణమిని ఘనంగా జరుపుకొన్నారు. సోదరీమణులకు రాఖీలు కట్టి తమ అనుబంధాన్ని చాటుకున్నారు. వెల్దండ మండల ప్రజలు రక్షాబంధన్ వేడుకలను వై భవంగా జరుపుకొన్నారు. ఆడ పడుచులు తన పుట్టింటికి రావడంతో గ్రామాల్లో పండుగ సందడి నెలకొన్నది. అక్క, చెల్లెళ్లు తమ తోబుట్టువులైన అన్నతమ్ములకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. అచ్చంపేట పట్టణంలో రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంజనీమాత సే వా సమితి ఆధ్వర్యంలో బాలసదన్‌లో ఉన్న బాలికలకు, ప్రభుత్వ దవాఖానలో ఆడపిల్లలను కన్న తల్లులకు రాఖీలు కట్టారు. అంజనీ మాత కార్యనిర్వాహక అధ్యక్షుడు మండికారి బాలాజీ మాట్లాడుతూ సనాతన ధర్మంలో మహిళలపై వివక్షకు తావు లేదని కానీ నేడు ఈ పాశ్చత్య సంస్కృతిలో సమాజం చెడు పోకడలు పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ముక్కుపచ్చలారని చిన్నారుల నుంచి పెద్ద వారి వరకు మహిళలపై అనేక ఆకృత్యాలు, దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయన్నారు. బల్మూరు, చారకొండ మండలాల్లో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. వివిధ గ్రామాల్లో అక్కాచెల్లెలు, అన్నతమ్ములకు రాఖీలు కట్టి వేడుకలు నిర్వహించుకున్నారు. అమ్రా బా ద్, పదర మండలాల్లో ప్రజలు రక్షాబంధన్ వే డుకలను ఘనంగా జరుపుకున్నారు. అలాగే పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. కల్వకుర్తిలో సోమవారం రక్షాబంధన్ వేడుకలను ఘ నంగా జరుపుకున్నారు. సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి అశీర్వదించారు. సోదరులకు పిండి వంటలను తినిపించారు. చెల్లెళ్ల అనుబంధానికి నిదర్శనమైన రక్షాబంధన్ వేడుకలను వంగూ రు మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం ప్రజ లు ఘనంగా జరుపుకొన్నారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు రాజపుత్ర సునీతాబాయి, వైష్ణవి, అశ్విని, వరలక్ష్మి, గో రక్షా ప్రముఖ్ రంగినేని రవీందర్, బట్టి జగదీశ్ గౌడ్, నీల శ్రీనివాసులు, నవీన్ కుమార్, సంఘం నాయకులు సునీల్, శ్రీనివాసులు, మహేశ్, రాము , మహిళలు ఉన్నారు.

నాగర్‌కర్నూల్ : మర్రి జనార్దన్‌రెడ్డికి రాఖీ కడుతున్న సోదరి ఇందిర

బల్మూరు, ఉప్పునుంతలలో రాఖీలు కడుతున్న సోదరీమణులు

అచ్చంపేటటౌన్ : ఆడపిల్లలు కన్న తల్లులకు రాఖీలు కట్టిన అంజనీమాత సేవా సమితి బృందం

కల్వకుర్తిలో సోదరీమణులు కట్టిన రాఖీలతో సోదరులు

అమ్రాబాద్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

చారకొండ : మర్రిపల్లిలో అన్నకు రాఖీ కడుతున్న చెల్లెలు

## ఎస్సీకి రాఖీ కట్టిన ఉమెన్ హోంగార్డ్స్

నాగర్‌కర్నూల్, ఆగస్టు 19 : జిల్లా కేంద్రంతోపాటు నాగర్‌కర్నూల్ మండలంలోని ఆయా గ్రామాల్లో రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్నాతమ్ములకు అక్కాచెల్లెళ్లు రాఖీ కట్టారు. ఎస్సీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌కు మహిళా హోంగార్డు సిబ్బంది రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

నాగర్‌కర్నూల్ : ఎస్సీకి రాఖీ కడుతున్న హోంగార్డులు

బిజినేపల్లిలో తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క

కొల్లాపూర్ : మున్సిపల్ పారిశుధ్య కార్మికుడికి రాఖీ కడుతున్న చైర్‌పర్సన్ మేకల రమ్య

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ఉప్పునుంతల, ఆగస్టు 19 : మండల పరిధిలోని పెద్దాపూర్‌లోని దుందుభీ వాగు నుంచి ఆక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సోమవారం పట్టుకున్నట్లు ఎస్సై లెనిన్ తెలిపారు. మండలంలోని ఉప్పరిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్‌గౌడ్, మోహన్‌గౌడ్ ఎలాంటి అనుమతులు లేకుండా వాగు నుంచి ఇసుకను అ క్రమంగా తరలిస్తుండడంతో మర్రిపల్లి సమీపంలో పట్టుకున్నట్లు తెలిపారు. ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## సింగారంలో వాటర్ ట్యాంక్ నిర్మించాలి

సమావేశంలో మాట్లాడుతున్న దేశ్యానాయక్

అచ్చంపేటరూరల్, ఆగస్టు 19 : మండలంలోని సింగారంలో జనాభాకు అనుగుణంగా మరో వాటర్ ట్యాంక్‌ను నిర్మించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దేశ్యానాయక్ డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 20 ఏండ్ల కిందట నిర్మించిన వాటర్ ట్యాంక్ గ్రామంలో నీటి అవసరాలకు సరిపోవడం లేదని ప్రభుత్వం అదనంగా మారో వాటర్ ట్యాంక్‌ను నిర్మించాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో 64 లక్షల మందికి రుణామాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రుణామాఫీ పూర్తిగా అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైదన్నారు. రేషన్ కార్డుతో సంబంధం లేకుండా భూమి ఉన్న ప్రతి రైతుకు రుణామాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామస్తులతో కలిసి వాటర్ ట్యాంక్‌ను పరిశీలించారు. సమావేశంలో నాయకులు బక్కయ్య, మల్లేశ్, బాలింగయ్య, చిన్న అంజనయ్య, కృష్ణయ్య, దస్తగిరి, అంతయ్య, వెంకటేశ్, సుందరయ్య పాల్గొన్నారు.

## గ్రీన్ రెవల్యూషన్ సంస్థ ఆధ్వర్యంలో వృక్షాబంధన్

వృక్షానికి రాఖీ కట్టిన సంస్థ సభ్యులు

కల్వకుర్తి, ఆగస్టు 19 : కల్వకుర్తి మున్సిపాలిటీ శిలార్‌పల్లిలో సోమవారం కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ ఆధ్వర్యంలో వృక్షాబంధన్ కార్యక్రమా న్ని నిర్వహించి చెట్లకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి మా ట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు చెట్టను సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాగదేవత, అరుణ, మానిక, శ్రీకాంత్, మహేశ్ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీల్లో చారకొండ విద్యార్థి సత్తా

షీల్డ్ అందుకుంటున్న విగ్నేశ్

చారకొండ, ఆగస్టు 19 : మండల కేంద్రంలో చారకొండ జంగయ్య, వెంకటమ్మ దంపతుల కుమారుడు విగ్నేశ్ హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్ ఇన్‌డోర్ స్టేడియంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే అండర్ -12-14 గ్రౌండ్ ఛాంపియన్ షిప్‌లో మొదటి స్థానంలో ప్రతిభ చాటారు. విగ్నేశ్ ప్రస్తుతం కర్మఘాట్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. జాతీయ స్థాయి కరాటేలో ప్రతిభ కనబర్చిన సందర్భంగా తల్లిదండ్రులు, బంధువులు గ్రామస్తులు విగ్నేశ్‌ను అభినందించారు.

కార్యక్రమంలో కరాటే కోచ్ మహేశ్ మాస్టర్ పాల్గొన్నారు.

## ఘనంగా గాయత్రీధారణ

- ముగిసిన నూలు పూర్ణిమ ఉత్సవాలు

కల్వకుర్తిలో గాయత్రీధారణ నిర్వహిస్తున్న పద్మశాలీలు

కల్వకుర్తి రూరల్, ఆగస్టు 19 : కల్వకుర్తి పట్టణంలోని పద్మశాలీ భవనంలో భక్త మా ర్కండేయ సేవా సమితి ఆధ్వర్యంలో గురువా రం నూలు పూర్ణిమ ఉత్సవాలను ఘనంగా ని ర్వహించుకున్నారు. ఇందులో భాగంగా రెండో రోజు సోమవారం ఉదయం 9:30 గంటలకు గాయత్రీమాత పూజ నిర్వహించి గాయత్రీ ధారణ చేశారు. అనంతరం ఒకరికొకరు రాఖీలను కట్టుకుని రక్షాబందన్ వేడుకలు నిర్వహించారు. నూలి పూర్ణిమ ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గత ఆర్థిక సంవత్సరంలో చేసిన పనులు, భవిష్యత్ కార్యాచరణను వివరించారు. కల్వకుర్తి పద్మశాలీలు ఐక్యంగా ఉంటూ సంఘం నిర్వహించే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు కోరారు. సోమవారంతో నూలు పూర్ణిమ ఉత్సవాలు ముగిసినట్లు సంఘం సభ్యులు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం ప్రధా న కార్యదర్శి పాండయ్య, కోశాధికారి రాజేందర్ సంఘం సభ్యులు, పద్మశాలీలు, మహిళలు ఉన్నారు.

## ఉప్పునుంతల, తిమ్మాజిపేట మండలాల్లో భారీ వర్షం

ఉప్పునుంతల : వెల్టూర్‌లో జలమయమైన రహదారులు

ఉప్పునుంతల, ఆగస్టు 19 : మండల పరిధిలోని వెల్టూర్, మెల్గర, పెద్దాపూర్, సదగోడు, తిర్మాలాపూర్ తదితర గ్రామాల్లో సోమవారం ఒక్కసారిగా ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. భారీ వర్షం పడడంతో గ్రామాల్లోని రోడ్లన్ని జలమయమైయ్యాయి. వర్షంతో పత్తిపంటకు ఎంతో ప్రయోజనం చేకూరిందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. భారీ వర్షం వల్ల కుంటలు, చెరువుల్లోకి నీళ్లు వచ్చాయి. వర్షంతో ప్రజలు ఉక్కపోత, ఎండ నుంచి ఉపశమనం కల్గింది.

**తిమ్మాజిపేటలో..**

తిమ్మాజిపేట, ఆగస్టు 19 : మండలంలోని పోతిరెడ్డిపల్లి, బావాజీపల్లి, వెంకాయపల్లి, కోడుపర్తి తదితర గ్రామాల్లో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురుసింది. దీంతో పలు చోట్ల వాగులు పొంగిపొర్లాయి. ఈ వర్షంతో మెట్టపంటలకు మేలు చేకూరిందని రైతులు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో పోచమ్మ బోనాలు

బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

చారకొండ, ఆగస్టు 19 : మండలంలోని సిరుసనగండ్లలో పోచమ్మ బోనాలు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. మహిళలు బోనాలతో గ్రామాల్లో ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాలకు ముఖ్యఅతిథిగా సీబీఎం ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ అనురాధా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వెంకట్‌గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాల్‌రాంగౌడ్, మాజీ ఎంపీటీసీ నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ రాంరెడ్డి, నారాయణ్‌సందీప్‌రెడ్డి, సురేందర్ రెడ్డి, రమేశ్‌రెడ్డి, వెంకటయ్య ఉన్నారు.